ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 13, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం-1, నంబరు-5,

**FRIDAY, THE 13th DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 1, NO.5,**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## శుక్రవారం, మార్చి 13, 2015.

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం
(2) ప్రశ్నోత్తరాలు
(3) సభా సమక్షంలో ఉంచే పత్రం
(4) 2015–16 సంవత్సరానికి సంబంధించిన వార్షిక వ్యవసాయ–వ్యయ పట్టిక సమర్పణ.

---

## ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL

## THURSDAY, THE 13th DAY OF MARCH, 2015.

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(1) వాయిదా తీర్మానం ః

MR. CHAIRMAN: Today, I have received one Adjournment Motion.

The Adjournment Motion notice given by Sri P.J. Chandrasekara Rao, with regard to the arrest of Sri.K.Ramakrishna, C.P.I State Secretary on yesterday when the party is protesting against the refusal of Central Government to sanction special status to the State and Special Packages to Rayalaseema and Uttarandhra districts has been disallowed.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయల సీమ, ఉత్తరాంధ్రకు సంబంధించి ప్రత్యేక ప్యాకేజీలను కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 11 వ తేదీన 13 జిల్లాలలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధనము చేసినటువంటి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే అఖిల పక్ష సమావేశం నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి దీనికి సంబంధించినటువంటి దాని మీద ఇచ్చినటువంటి హామీలకు న్యాయం చేయాలని మేము కోరుతున్నటువంటి క్రమంలో, మా మీద దౌర్జన్యంగా కేసులు బనాయించి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారిని 26 వ తేదీ వరకు రిమాండ్ చేసినటువంటి ఘటనను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, వెంటనే ఆ డిమాండ్స్‌కు సంబంధించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి డెలిగేషన్‌ను కేంద్రప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి, పెట్టినటువంటి కేసులను విత్‌డ్రా చేసి, మా కార్యదర్శిని విడుదల చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః చంద్ర శేఖర రావు గారు.. వాయిదా తీర్మానంలో ఈ పర్టిక్యులర్స్ అన్నీ ఎందుకు? వన్ సైడెడ్‌గా చెబుతారు. Now, Question Hour.

(2) ప్రశ్నోత్తరాలు ః

### పంచాయితీ రాజ్ శాఖలో కార్యదర్శి పదవుల భర్తీ

ప్రశ్న నెం.8050 (41)

శ్రీ అంగర రామమోహన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పంచాయతీరాజ్‌లో శాఖలో కార్యదర్శి పదవులు అధిక సంఖ్యలో ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఎప్పటిలోగా ఆ పదవులను భర్తీ చేయడమవుతుంది?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరాశాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు) ః

అ) లేదండీ. 7163 క్లస్టర్లకుగాను 6242 మంది పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. ఇంకా 921 క్లస్టర్ గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి పదవులు ఖాళీగా ఉన్నాయి. దీనికి అదనంగా, మేజర్ గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శికి సహాయం చేయడానికి కల్పించినట్టి 1579 పంచాయతీ కార్యదర్శి పదవులు కూడా ఖాళీగా ఉన్నాయి.

ఆ) ఖాళీ పదవులను భర్తీ చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆ పదవులను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీ అంగర రామ మోహన్ ః (స్థానిక సంస్థల నియోజక వర్గం – పశ్చిమగోదావరి) అధ్యక్షా, నాలుగైదు గ్రామాలకు కలిపి ఒక పంచాయతీ సెక్రటరీ ఉండడం వల్ల అతను ప్రజలెవరికీ అందుబాటులో ఉండడం లేదు. కనీసం గ్రామ సర్పంచ్‌కు కూడా దొరకని పరిస్థితిలో సెక్రటరీలు ఉంటున్నారు. క్లస్టరులో ఉండే గ్రామాల సంఖ్యను తగ్గించి పోస్టుల సంఖ్యను పెంచితే బాగుంటుందనేది నా అభిప్రాయం. పంచాయతీరాజ్ వ్యవస్థ అనేది ప్రజలకు అతి దగ్గరగా ఉన్న వ్యవస్థ కాబట్టి పోస్టుల సంఖ్యను పెంచి, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, పంచాయతీ సెక్రటరీ క్లస్టర్ అనే పదాన్ని ఉపయోగించి ఎక్కడా కూడా అందుబాటులో ఉండడం లేదు. సెక్రటరీ అనే అతను ఆ క్లస్టర్‌లో ఉండే ఏ గ్రామ సర్పంచ్‌కు కూడా దొరకని పరిస్థితి ఉంది. ఒకరోజు ఒక సర్పంచ్ ఎక్కడున్నావని అడిగితే నేను ఆ పంచాయతీలో ఉన్నానని అంటాడు. వేరే గ్రామ సర్పంచ్ అడిగితే అవతల ఇంకొక గ్రామంలో ఉన్నానని చెబుతాడు. వాస్తవానికి ఏ పంచాయతీలోనూ ఆ సెక్రటరీ అందుబాటులో ఉండడం లేదు. కాబట్టి, రామమోహనరావు గారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తూ, పంచాయతీకి ఒక సెక్రటరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మరొక విషయం, స్మార్ట్ ఆంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్మార్ట్ వార్డ్, స్మార్ట్ పంచాయతీ అవసరం. కలంలో సిరా లేకుండా ఎన్ని వ్రాస్తాము. మనం ఏమైనా వ్రాయాలంటే కలంలో సిరా కావాలి. అక్కడ కార్యదర్శి అనే అతను సిరాతో సమానం. ఈ సెక్రటరీ పోస్టులే కాదు పంచాయతీరాజ్ అన్ని డిపార్ట్‌మెంట్స్‌లోనూ ఖాళీలున్నాయి. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలను తీసుకుంటే దాదాపు 2.5లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు సర్వీస్ కమీషన్ నిర్వీర్యమైపోయింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను మరల ఒక లైనులోకి తీసుకువచ్చి ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేస్తే, అన్ని చోట్ల న్యాయం జరుగుతుంది.

గ్రామీణ వికాసానికి పంచాయతీరాజ్ మూల స్తంభం వంటిది కాబట్టి ముందుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి టి. రత్నాబాయి : (నామినేటెడ్) అధ్యక్షా, పంచాయతీ కార్యదర్శి రెండు, మూడు గ్రామాలకు కలిపి ఉంటున్నాడు. ఉదాహరణకు, ఈ సెక్రటరీ అనే ఆయన రాజమండ్రిలో ఉంటాడు. రాజమండ్రిలో ఉండే వారు రంపచోడవరం వచ్చి పని చేయాలంటే చాలా కష్టమవుతుంది. పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండేలా చర్యలు తీసుకోమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఖాళీల భర్తీ లోపం వల్ల కనీసం గ్రీవెన్స్ డే రోజున కూడా పంచాయతీ కార్యదర్శులు హాజరు కావడం లేదు. ఎందుకు హాజరు కాలేదని అడిగితే, ఆ రోజున నేను ఎక్కడో ఉన్నానని చెబుతాడు.

రెండవది, ఈ పంచాయతీ కార్యదర్శులకు వృద్ధాప్య పింఛన్ల పంపిణీని కూడా అటాచ్ చేయడం వల్ల వృద్ధులకు కొద్దిగా కష్టంగా ఉంది. ఎందుకంటే.. ఆయా గ్రామాలలో ఆయా కార్యదర్శులు ఉండడం లేదు కాబట్టి వృద్ధాప్య పింఛన్ల పంపిణీ కూడా చాలా ఆలస్యమవుతుంది. దానితోపాటు ఈ పింఛన్ల పంపిణీని పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పడం వల్ల ఇద్దరికి సరైన అవగాహన లేనందువల్ల చాలామంది వృద్ధులకు నష్టం జరుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ : (ఉపాధ్యాయ నియోజక వర్గం – కడప, అనంతపురం, కర్నూలు) అధ్యక్షా, పంచాయతీ కార్యదర్శుల పదోన్నతుల గురించి గత 10, 15 సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నప్పుడు పదోన్నతులు, ఇన్‌సెంటివ్స్ వాళ్లు ఆశిస్తారు. వాళ్ల ప్రమోషన్ల గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో తెలియజేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, మన రాష్ట్రంలోని 13 జిల్లాలలో దాదాపు 12918 గ్రామ పంచాయతీలున్నాయి. అయితే ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం పంచాయతీలను కొన్ని క్లస్టర్లగా విభజించడం జరిగింది. అదే విధంగా, కొన్ని పంచాయతీలలో ఐదు వేల నుండి పది వేల వరకు జనాభా ఉంటే, కొన్ని పంచాయతీలలో కేవలం వెయ్యి, రెండు వేల జనాభా మాత్రమే ఉంది. అందుచేత వెయ్యి జనాభాకు ఒక సెక్రటరీ, ఐదు వేల జనాభాకు ఒక సెక్రటరీ కాకుండా ప్లెయిన్ ఏరియాలలో ఐదు వేల జనాభాకు ఒక క్లస్టర్ అని, అదే ఏజెన్సీ ఏరియాలో రెండువేల అయిదు వందల జనాభాకు ఒక క్లస్టర్ అని నిర్ణయించి, 2001 జనాభా ప్రాతిపదికన 7163 క్లస్టర్లగా విభజించడం జరిగింది. ఇప్పుడున్న 7163 క్లస్టర్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా 9000 క్లస్టర్లగా చేయాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉంది. ఆ విధంగా చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పుడున్న ఖాళీల విషయానికి వస్తే.. 921 పంచాయతీ కార్యదర్శి పదవులు, 1579 సహాయ పంచాయతీ కార్యదర్శి పదవులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కలిపి దాదాపు 2500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సాధ్యమైనంత తొందరగా సర్వీస్ కమీషన్ ద్వారా ఈ పోస్టులన్నింటిని భర్తీ చేసి, పంచాయతీలలో పరిపాలనా సౌలభ్యాన్ని కలుగచేయాలని ప్రభుత్వం భావిస్తుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు.. ఈరోజు పంచాయతీ సెక్రటరీల మీద చాలా బాధ్యత ఉంది. పెన్షన్ల దగ్గర నుండి ఇంటి పన్నులు వసూలు దగ్గర నుండి, పంచాయతీ పరిపాలన వరకు అన్ని కూడా సెక్రటరీ చూడవలసిన అవసరముంది. అతి త్వరలోనే ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేసి అక్కడ పరిపాలనకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక ప్రోత్సాహక నిధులు

ప్రశ్న నెం.8014(42)

సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, మేకా శేషు బాబు, డి.వి. సూర్యనారాయణ రాజు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీల జిల్లావారీ వివరాలు ఏమిటి?

ఆ) ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయడం కేసం ఏవేని ప్రత్యేక ప్రోత్సాహక నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు) ః

అ) రాష్ట్రంలో, 2013 వ సంవత్సరంలో గ్రామపంచాయతీలకు నిర్వహించిన సాధారణ ఎన్నికలలో 1835 గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. (అనుబంధంలో చూపడమయింది)

ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

### అనుబంధం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించిన గ్రామపంచాయతీలు

| వరుస | జిల్లా పేరు | ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిన మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య (గ్రామ పంచాయతీలోని సర్పంచ్ + వార్డు సభ్యులు) |
|---|---|---|
| 1. | అనంతపురం | 62 |
| 2. | చిత్తూరు | 293 |
| 3. | తూర్పు గోదావరి | 65 |
| 4. | గుంటూరు | 138 |
| 5. | కృష్ణా | 117 |
| 6. | కర్నూలు | 131 |
| 7. | ప్రకాశం | 155 |

| | | |
|---|---|---|
| 8. | ఎస్పీఎస్ఆర్ నెల్లూరు | 194 |
| 9. | శ్రీకాకుళం | 207 |
| 10. | విశాఖపట్టణం | 70 |
| 11. | విజయనగరం | 129 |
| 12. | పశ్చిమ గోదావరి | 129 |
| 13. | వైఎస్ఆర్ కడప | 145 |
| | మొత్తం | 1835 |

శ్రీ డి.వి.సూర్యనారాయణ రాజు : (స్థానిక సంస్థల నియోజక వర్గం – విశాఖపట్టణం) అధ్యక్షా, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగి రమారమి రెండు సంవత్సరాలు కావస్తుంది. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రభుత్వం ఇస్తానన్న ప్రోత్సహకాల గురించి ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి గారి సమాధానంలో ఉంది. ఎన్ని రోజుల లోపు ఈ ప్రోత్సహకాలను చెల్లిస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.10

ఈనాడు ఇసుక రీచ్‌లకు సంబంధించిన సొమ్మును ప్రభుత్వ ఖాతాలలో జమచేస్తున్నారు. పూర్వం ఇసుకరీచ్‌లపై వచ్చే ఆదాయం స్థానిక సంస్థలకు వచ్చేది. రూ. 500 లు క్యూబిక్‌మీటర్‌కు తీసుకుంటే, కేవలం రూ. 40 లు మాత్రమే గ్రాంటుగా జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు, గ్రామ పంచాయితీలకు వస్తోంది. అలా కాకుండా గ్రామపంచాయితీలను పటిష్టపరచడం కోసం ప్రభుత్వం ఏదైనా మార్పుచేయడానికి అవకాశం ఉన్నదా అనేది తెలియచేయవలసినదిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పథకం ఇంతకుముందు కొత్తగా పెట్టడం వల్ల ఎస్.జి.ఆర్.వై. నిధులు గ్రామపంచాయితీలకు రావడం లేదు. ఏదైతే 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ ఉన్నదో, అది గ్రామపంచాయితీ యూనిట్‌గా పనులుచేసుకునే వెసులుబాటు ఉండేది. ఇప్పుడు అది జిల్లా యూనిట్ చేయడంవల్ల గ్రామపంచాయితీలకు వచ్చే నిధులు తగ్గిపోతున్నాయి. ఒకపక్క ప్రభుత్వం ప్రోత్సాహకం ఇవ్వక మరొకపక్క ఇసుకమీద వచ్చే గ్రాంటును రూ. 500 లు క్యూబిక్‌మీటర్‌కు తీసుకుంటూ ఆ సొమ్ము కూడా ఇవ్వక, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. ను జిల్లా యూనిట్ చేయడం వల్ల గ్రామపంచాయితీలకు వచ్చేటటువంటి సదుపాయాన్ని కోల్పోతుంది కాబట్టి వీటిని పునఃపరిశీలించి పంచాయితీలను బలోపేతం చేయవలసిందిగా మంత్రిగారిని తమరిద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగి సుమారు 2 సంవత్సరాలు పూర్తవుతుంది. గతంలో ఎన్నికలు జరిగినపుడు ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయితీలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ ప్రకారంగా మన రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉన్న 1835 గ్రామపంచాయితీలలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ 1835 గ్రామపంచాయితీలలో ఒక్కొక్క పంచాయితీకి రూ. 7 లక్షలు చొప్పున ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం ఉంది. మొత్తం దీనికోసం రూ. 128.45 కోట్లు బడ్జెట్ ఖర్చవుతుంది. అయితే, దీనిని గత సంవత్సరాలనుంచి ఎవరూ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దస్త్రం తీసి, దుమ్ము దులిపి ప్రాసెస్ చేయడం జరిగింది. ఇప్పుడు కొత్త బడ్జెట్‌లో దీనికోసం రూ. 80 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. దీనిని అతిత్వరలోనే వచ్చే నెలలోగా ఈ అన్ని పంచాయితీలకు రూ. 7 లక్షలు చొప్పున చెల్లించడం జరుగుతుందని తమరిద్వారా నేను సభ్యులకు మనవిచేస్తున్నాను.

గ్రామపంచాయితీలను ఆర్థికంగా పరిపుష్టం చేయడం కోసం ఈ సంవత్సరంలో పంచాయితీలకు 13వ ఆర్థికసంఘం ద్వారా కేటాయించిన మొత్తం రూ. 1,774 కోట్లు. జిల్లా పరిషత్తులకు కానివ్వండి, మండలాలకు కానివ్వండి, పంచాయితీలకు కానివ్వండి ఈ మొత్తాన్ని మేము విడుదల చేయడం జరిగింది. తలసరి గ్రాంటు జిల్లా పరిషత్తులకు రూ. 4 ల చొప్పున, మండల పరిషత్తులకు రూ. 8 ల చొప్పున, పంచాయితీలకు రూ. 4 ల చొప్పున కేటాయించిన మొత్తం రూ. 57.84 కోట్లలో మేము విడుదలచేసిన మొత్తం రూ. 40.35 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇంకా మేము విడుదల చేయవలసిన మొత్తం సుమారు రూ. 17 కోట్లు ఉంది. తప్పనిసరిగా ఆ మొత్తాన్ని కూడా విడుదల చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గ్రామపంచాయితీలకు వృత్తి పరిహార పన్ను అని ఉంది. ఆ మొత్తం సుమారు రూ. 55 కోట్లు ఉంది. ఇప్పటివరకూ రూ. 38 కోట్లు విడుదల చేయడం జరిగింది. మిగిలిన రూ. 16 కోట్లు కూడా త్వరలోనే విడుదల చేస్తామని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

గౌరవసభ్యులు శ్రీ సూర్యనారాయణరాజుగారు ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పథకం గురించి మాట్లాడారు. అది కేంద్రప్రభుత్వం యొక్క గైడ్‌లైన్ల ద్వారా చేస్తున్న కార్యక్రమం. నేడు పంచాయితీలలో కూడా పంచాయితీ ప్రెసిడెంట్‌గారి సిఫారసుతో ఎవరైనా జాబ్‌కార్డు దారులు పని కావాలని అనుకుంటే పని ఇవ్వడం కోసం ఈశాఖ సిద్ధంగా ఉంది. అందుచేత, జిల్లా ఒక యూనిట్‌గా చేయడం వాస్తవమే కానీ కేంద్రప్రభుత్వ గైడ్‌లైన్ల ప్రకారం మనం చేయవలసిన అవసరం ఉంది. ఎవరైనా కూలివారు ఈ 4 నెలల్లోగానీ, రాబోయే కాలంలో గానీ మాకు పనికావాలని ఎవరు దరఖాస్తు చేసుకున్నా ఆ గ్రామపంచాయితీ తీర్మానంతో వారికి పనికల్పించడం కోసం ఈ రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరిద్వారా నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు : అధ్యక్షా, ఇసుక సీనరేజ్ ఛార్జీలు ఏవైనా పెంచే ఉద్దేశం ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఒక క్యూబిక్ మీటర్ రూ. 500 లు అయింది. కేవలం రూ.40 లు మాత్రమే పంచాయితీలకు చెల్లిస్తున్నారు. ఇంతకుముందు వేలంపాటలు పెట్టినపుడు మొత్తం డబ్బంతా స్థానిక సంస్థలకే చెందేవి.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, కొత్తప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఇసుక ద్వారా వచ్చే ఆదాయంలో కొంత

ఆదాయం మహిళా సంఘాలకు ఇవ్వాలని వారి ఆలోచన. ఇది మహిళలకు ఉపయోగపడే ఆలోచన కాబట్టి మనమంతా సపోర్ట్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు: అధ్యక్షా, ఒక క్యూబిక్ మీటర్ కేవలం రూ. 40 లు మాత్రమే పంచాయితీలకు చెల్లిస్తున్నారు. ఇప్పుడు రూ. 500 లు ఒక క్యూబిక్ మీటర్‌కు అయింది కాబట్టి దానిని రూ. 150 లు లేదా రూ. 100 లు చేస్తే, గ్రామ పంచాయితీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు ఆ డబ్బు వస్తుందని మా ఉద్దేశం.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, ఈ విషయాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తాము.

డా. ఎం.గేయానంద్: అధ్యక్షా, చిన్న చిన్న పంచాయితీలు చాలా ఇబ్బందులు పడుతున్నాయి. వారు కరెంట్ ఛార్జీలు చెల్లించలేక చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవడం కోసం ఏదైనా ఆలోచిస్తుందా అని నేను తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

గ్రామపంచాయితీ కార్యదర్శుల ప్రమోషన్లకు సంబంధించి కూడా తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గ్రామపంచాయితీ కార్యదర్శుల ప్రమోషన్లకు సంబంధించి వారి యూనియన్లతో ఇదివరకే రెండు, మూడు సమావేశాలను నిర్వహించడం జరిగింది. త్వరలోనే ఆ విషయాన్ని కూడా ఫైనలైజ్ చేస్తాము. మరో విషయం, కరెంటుకు సంబంధించి గత 10 సంవత్సరాలుగా పంచాయితీలు చెల్లించవలసిన కరెంటు బకాయిలు సుమారు రూ. 800 కోట్లు ఉన్నాయి. మాకు నోటీసులు వచ్చిన తర్వాత ఈ మధ్యనే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు, మేము సమావేశమై ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చి రూ. 800 కోట్లలో రూ. 400 కోట్లు పెనాల్టీలు ఏవైతే ఉన్నాయో అవన్నీ రద్దుచేయాలని మన ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మిగిలిన రూ. 400 కోట్లు పంచాయితీలు చెల్లించాలని ఒక నిర్ణయం తీసుకున్నాము. ఈ మధ్యనే 13 వ ఆర్థిక సంఘం ద్వారా, పంచాయితీల ద్వారా సుమారు రూ. 140 కోట్ల వరకూ చెల్లించడం జరిగింది. ఆ మొత్తం కాకుండా, స్టేట్ ఫైనాన్స్ సంస్థ నుంచి మరొక రూ. 140 కోట్ల వరకూ చెల్లించాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. త్వరలోనే ఆ మొత్తాన్ని కూడా చెల్లించి పంచాయితీలపై భారం లేకుండా చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. రాబోయే రోజుల్లో కూడా ఈ విధానాన్ని మార్చి పంచాయితీలపై కరెంటు బిల్లుల భారం పడకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే దానిగురించి ఆలోచిస్తున్నాము. తప్పకుండా ఒక సానుకూల నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమరిద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The Question Numbers 8032(43), 7968(44) and 7950(45) are postponed at the request of the Members.

## అభయగోల్డు కంపెనీ యొక్క ఆస్తుల స్వాధీనం

ప్రశ్న నెం.8052 (47)

శ్రీ అంగర రామ మోహన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (హోం) శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అభయ గోల్డ్ నుండి ప్రభుత్వం స్వాధీనపరచుకున్న ఆస్తుల వివరాలేమిటి?
ఆ) అభయ గోల్డ్ కంపెనీ బాధితులకు సహాయం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (హోం) శాఖ (శ్రీ ఎన్. చినరాజప్ప):

అ) విజయవాడలోని మెస్సర్స్ శ్రీ అభయ గోల్డ్ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన చర, స్థిరాస్తులను జప్తు చేయడానికి ప్రభుత్వం 20-02-2015 తేదీగల హోం (ఆయుధాలు & ఎస్.పి.ఎఫ్) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.20 మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం.21 ల ద్వారా మధ్యకాలిక ఉత్తరువులను జారీ చేయడమయింది.
ఆ) పై ప్రభుత్వ ఉత్తరువులను కచ్చితంగా అమలుచేయడానికి, విజయవాడలోని గౌరవ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టు సమక్షంలో నేర పరిశోధన శాఖ ఒక దరఖాస్తును దాఖలు చేసింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నేర పరిశోధన శాఖ పోలీసు అదనపు డైరెక్టర్ జనరల్ అంటే, సమర్థ అధికారవర్గం తదుపరి కోర్టు ఉత్తరువుల ఆధారంగా పోరాట ప్రాతిపదికపై డిపాజిటర్లకు పై ఆస్తుల నుండి వసూలు చేసిన రొక్కాన్ని పంపిణీ చేయడానికి అవసరమైన చర్యను చేపడుతుంది.

శ్రీ అంగర రామ మోహన్ : అధ్యక్షా, అభయ గోల్డ్ సంస్థ వల్ల చాలామంది మధ్యతరగతి కుటుంబీకులంతా కూడా ఆర్థికంగా చాలా నష్టపోయారు. ఆ సంస్థ ఏజెంట్లు కూడా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీరి ఆస్థుల విలువ చాలా ఎక్కువగా ఉందని ప్రభుత్వం చెబుతోంది కనుక ఆ ఆస్తులను వేలం వేసి ఈ బాధితులకు వెంటనే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చినరాజప్ప: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసులన్నీ కూడా సి.ఐ.డి. ద్వారా ఎంక్వైరీ చేయించి వారి ఆస్థులను జప్తు కూడా చేయడం జరిగింది. కోర్టులో ఈ కేసులపై త్వరగా ఒక నిర్ణయం తీసుకుని ఆ సంస్థ ఆస్థులను బాధితులకు అప్పజెప్పడానికి ఈ రాష్ట్రప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేయడం జరుగుతుందని తమరిద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.20

శ్రీమతి పమిడి శమంతకమణిః అధ్యక్షా, ఈ ప్రశ్న దాదాపు రెండు, మూడుసార్లు మన కౌన్సిల్‌లోనే రావడం జరిగింది. ప్రతిసారీ కూడా ఇదే సమాధానం వస్తోంది. ముఖ్యంగా కరువుజిల్లా అయిన అనంతపురం జిల్లాలో ఈ అభయగోల్డ్ బాధితులు చాలామంది ఉన్నారు. ఇచ్చినవాడేమో హాయిగా ఉన్నాడు. తీసుకున్న ఏజెన్సీవాళ్ళు కూడా బాగున్నారు. సబ్ ఏజెన్సీగా ఉన్నవాళ్ళు ఈరోజు కుటుంబాలకు కుటుంబాలే వలసలు పోతున్నాయి. ఎందుకంటే ఉండూరులో ఉంటే మాత్రం అక్కడున్న బాధితులు వారిని కొట్టడానికి వస్తున్నారు. ఇంటి యజమాని తప్పించుకుంటే భార్యా, పిల్లలమీద పడుతున్నారు. ఆ

భార్యాపిల్లలు కూడా భయపడి ఆ ఇండ్లు, కుటుంబాలను వదిలేసి బంధువుల ఇండ్లలో తలదాచుకుంటున్నారు. ఎప్పుడు మీరు ఇస్తారు? ఆ కుటుంబాలు ఎప్పుడు బయటపడతాయో చెప్పండి. కేవలం పరిశీలనలోనే ఉంటే ఎట్లా అధ్యక్షా?

శ్రీ ఎన్. చినరాజప్ప : ఇది పరిశీలనలో లేదండి. ఎందుకంటే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిఐడికి అప్పజెప్పడం, కోర్టుకు అప్పజెప్పడం జరిగింది. కాబట్టి అది కోర్టులో ఉంది. అవసరమైతే స్పెషల్ కోర్టులు పెట్టి కేసులను డిస్పోజ్ చేసి ఈ బాధితులకు ఇవన్నీ కూడా అప్పజెప్పడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

డా ఎం.గేయానంద్: అభయగోల్డే కాకుండా ఇంకా చాలా ఉన్నాయి. అందులో అగ్రిగోల్డ్ ఒకటి ఉంది. మా కర్నూలు జిల్లాలో ఎక్కడికి పోయినా కూడా ఈ అగ్రిగోల్డ్ సమస్యను గురించే అడుగుతున్నారు. ఆ సంస్థలకు ఆస్తులు దండిగా ఉన్నాయి. అగ్రిగోల్డ్‌లో బాధితులు కట్టిన డిపాజిట్లు ఏవైతే ఉంటాయో వాటిని తక్షణం విడుదలచేయించి, ఆ బాధితులకు నష్టపరిహారాన్నికానీ, లేక డిపాజిట్లను తిరిగి చెల్లింపు చేయడానికికానీ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో చెప్పాల్సిందిగా కోరుతున్నాం.

శ్రీ ఎన్.చినరాజప్ప: అగ్రిగోల్డ్ కానీ, అక్షయగోల్డ్ కానీ, వసంతగోల్డ్ కానీ, బొమ్మరిల్లు కానీ ఇవన్నీ కూడా అదే స్టేజిలో కోర్టులో ఉన్నాయి. ఈ కేసులన్నీ కూడా కోర్టులో ప్రత్యేకంగా పెట్టి, కోర్టుద్వారా క్లియర్ అయితేకానీ తేలదు. ప్రభుత్వంకూడా ఆ ప్రయత్నంలోనే ఉంది. బాధితులు ఎప్పటికప్పుడు మాకు కూడా సమాచారమిస్తున్నారు. తప్పనిసరిగా వీటిని క్లియర్ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

డా. ఎం.గేయానంద్: కోర్టులంటే ఎప్పుడవుతాయి?

MR CHAIRMAN: Mr. Rama Mohan you are the Whip of the Council. The Ministers strength is very less. You pursue. What is this?

శ్రీ అంగర రామమోహన్ : మంత్రులందరూ ముఖ్యమంత్రిగారితో సమావేశంలో ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రులు సభకు హాజరవడంలేదు.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు రిజిస్టర్ చేసుకోవడం, ప్రజలకు అధిక వడ్డీలు ఇస్తామని ఆశ చూపడం, మంత్రులతో, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఫోటోలు దిగి విపరీతంగా ప్రచారం చేసుకోవడం, ప్రజలదగ్గర నుంచి వందల వేల కోట్ల రూపాయలు సేకరించి టోపీ పెట్టడమనేది గత అనేక సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తున్నది. వీటిని అరికట్టడానికి

వాళ్ళు వచ్చి మోసం చేసి ఫిర్యాదు చేసిన తరువాత మనం చర్య తీసుకునే కార్యక్రమంకంటే కూడా ఇటువంటి పరిస్థితుల్ని అరికట్టేదానికోసం దీనిమీద విస్తృతమైన పరిశీలన జరిపి, భవిష్యత్తులో అలాంటివి జరగడానికి అవకాశంలేకుండా చేయడానికిగల మార్గాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్వేషిస్తోందా. ఒకవేళ అన్వేషిస్తుంటే ఏ విధంగా చేస్తున్నదీ తెలియజేయండి.

శ్రీ ఎన్.చినరాజప్ప ః అధ్యక్షా, ఈ కంపెనీలన్నీ కూడా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో రిజిస్టర్ చేసుకుని ప్రజల్ని మోసం చేయడం జరుగుతోంది. దీనిమీద ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ఇలాంటి ప్రైవేటు బ్యాంకులకు ప్రజలు వెళ్ళవద్దని తప్పకుండా ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఇలాంటివి రిజిస్టర్ చేసుకుని ఎవరైతే ప్రజల దగ్గరకు వెళ్తారో దానిమీద కూడా నిఘా పెట్టాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. తప్పనిసరిగా అన్నిచర్యలూ మేము తీసుకుంటాం. ఇప్పటికే 11 కంపెనీలు ప్రజలకు టోపీ పెట్టింది. తప్పనిసరిగా భవిష్యత్తులో ఇలాకాకుండా చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం. అలాగే రాజకీయనాయకులు, సినీ నటులు ఇలాంటి ఫైనాన్స్ కంపెనీలకు వెళ్ళి ప్రారంభోత్సవాలు చేయకండి. వారు ప్రారంభోత్సవం చేశారు కనుక ఇలాంటివే వస్తాయని చెప్పి ప్రజలని చైతన్యం చేస్తున్నాం. అలాగే ప్రజలకు కూడా చెప్పడం జరుగుతుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు ః అటువంటి వాళ్ళని నమ్మి ప్రముఖులైన సినీ నటులు, రాజకీయ నాయకులు ఇది మంచిదని ప్రజలకు చెప్తూ ఉంటే ఎట్లా సార్. ఇప్పుడు దానిమీద ఏదైనా నియంత్రణ ఉండాలి కదా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు ః గౌరవ సభ్యులు మాట్లాడింది వాస్తవం కాదుసార్. ఇప్పుడు ఎం.ఎల్.సిగారు ఏదో ఒక ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఎవరోవచ్చి ఫోటో తీసుకుంటామంటే ఫోటోకు ఫోజు ఇస్తారు. దానికి మీరు బాధ్యులా? మేము బాధ్యులా చెప్పండి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు ః ఫోటోదిగడం వేరు. ఇది వేరు.

శ్రీమతి పమిడి శమంతకమణిః అధ్యక్షా, సినిమా నటులు, రాజకీయనాయకులకన్నా కూడా ముఖ్యంగా సంబంధిత పోలీసు స్టేషన్ సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలి. ఎవరైనా కొత్తగా బోర్డుపెట్టి ఏదైనా సంస్థ ప్రారంభిస్తుంటే ఆ ప్రాంతంలోని సి.ఐకానీ, ఎస్.ఐకానీ వాళ్ళని కట్టడి చేస్తే సరిపోతుంది. ఎక్కడికక్కడ కట్టడి చేయమని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్.చినరాజప్ప ః అధ్యక్షా, ఆ ప్రయత్నం కూడా చేస్తాం. తక్షణమే ఇలాంటి సంస్థలను కూడా మూసివేయమని ఆదేశాలు ఇవ్వడం కూడా జరుగుతుంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, అభయగోల్డ్, అగ్రిగోల్డ్‌లాంటి ఫైనాన్స్ సంస్థలన్నీ కూడా ఎక్కువ వడ్డీ ఇస్తారని, ఇతర సౌకర్యాలు ఇస్తామని సామాన్యులను ఆకర్షించి ఈ విధమైన మోసాలకు పాల్పడుతున్నాయి. ప్రతీరోజుకూడా దినపత్రికల్లో ఇటువంటి సంఘటనలు కోకొల్లలుగా చూస్తున్నాం. ఇటువంటివాటికి ఒక ప్రత్యేకమైన ఫాస్ట్‌ట్రాక్ కోర్టులవంటివి ఏమైనా పెట్టి ఈ మోసపు కేసులన్నింటినీ త్వరితగతిన చేసి ఆ బాధితులకు ఊరటకలిగించే చర్యలు ఏమైనా చేపడతారా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చినరాజప్ప : సార్, ఇదివరకే చెప్పాను. తప్పనిసరిగా ప్రత్యేక కోర్టులు పెట్టి ఈ కేసులన్నీ తక్షణమే పరిష్కరించడానికి అన్ని చర్యలూ తీసుకోవడానికి ప్రయత్నం జరుతుంది.

శ్రీ బి.చెంగల్‌రాయుడు : అధ్యక్షా, సొసైటీస్ ఆఫ్ రిజిస్ట్రేషన్ యాక్ట్‌లో ఏ సంస్థ అయితే రిజిస్టర్ చేసుకుంటుందో, ఆ సంస్థలో ఉన్న ఆస్తులను కూడా ఆ రిజిస్ట్రేషన్‌లోనే పొందుపరిచి దానికి తగినట్లుగానే లావాదేవీలు జరిగే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ వారు రిజిస్ట్రేషన్ మాత్రమే చేయించుకుంటారు. మళ్ళీ వారికి వార్షిక నివేదికలు అందచేస్తే చేస్తారు. లేకపోతే లేదు. కాబట్టి మోసానికి పుట్టినిల్లు సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్‌లోనే ఉంది. మోసం జరిగిన తరువాత, అంటే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లుగా ఉంటుంది. కాబట్టి దీని మూలాల్లోకి పోయి ఎక్కడైతే ఇది జరుగుతున్నదో దానిమీద దృష్టి సారించవలసిందిగా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. దీంట్లో బాధితులు చాలామంది బీదవాళ్ళే. గోల్డ్ అనే పదం ఆంధ్రప్రదేశ్‌కు అచ్చివచ్చినట్లుగా లేదు. అగ్రిగోల్డ్, అభయగోల్డ్ ఇలా గోల్డ్‌లన్నీ రోల్డ్‌గోల్డ్‌లు అయిపోయాయి. కాబట్టి ఇకనుంచి జాగ్రత్తపడమని హోం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి : ఆ సంస్థలకు డైమండ్ అయ్యింది.

శ్రీ ఎన్.చినరాజప్ప : (నామినేటెడ్) సహకారశాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి వారిని కూడా ఆ శాఖద్వారా డైరెక్షన్ ఇచ్చి ఇలాంటి సంస్థలు రిజిస్టర్ చేసుకుంటున్న సమయంలోనే కొంచెం పరిశీలించ వలసిందిగా కోరుతున్నాము.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు: అధ్యక్షా, ఈ కేసులు వచ్చినప్పుడు మాత్రమే శ్రద్ధ పెట్టడమని కాకుండా ఒక కోర్టును దీనికోసం ఇయర్‌మార్క్ చేస్తే మంచిది. వచ్చినవాటినల్లా చేయాలంటే చాలా సమయం పడుతుంది. One Court should be earmarked for cheating cases.

## సిల్వర్ ఓక్ తోటలకు నష్టం

ప్రశ్న నెం. 7914 (46)

సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్ శర్మ, డా. ఎం. గేయానంద్, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ సాధికారత & గిరిజన సంక్షేమ సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విశాఖపట్టణం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో సిల్వర్ ఓక్ తోటలకు తీవ్ర నష్టం జరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ నష్టం కాఫీ తోటలు మరియు మిరియాల సాగుపై ప్రభావం చూపే అవకాశాన్ని అంచనా వేయడమయిందా?

ఇ) కాఫీ తోటలు మరియు మిరియాల సాగును సుస్థిర పరచడానికి చేపట్టిన పరిష్కార చర్యలు ఏమిటి?

ఈ) కాఫీ తోటల కార్మికులు మరియు రైతుల కోసం ఉద్దేశించిన ప్రత్యామ్నాయ ఉపాధికల్పన వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ సాధికారత & గిరిజన సంక్షేమ సాధికారత శాఖ మంత్రి (శ్రీ ఆర్.కిశోర్‌బాబు):

అ) అవునండీ.

ఆ) 12-10-2014 తేదీన పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో సంభవించిన హుద్‌హుద్ తుఫాను కారణంగా మిరియాలు, సిల్వర్ ఓక్ మరియు ఇతర సహజసిద్ధంగా నీడనిస్తున్న చెట్ల వంటి సిల్వర్ ఓక్ చెట్లు మరియు సహజసిద్ధంగా నీడనిచ్చే చెట్లలో అధిక భాగం చెట్లకు నష్టం వాటిల్లింది. అయితే, సిల్వర్ ఓక్ చెట్లు, సహజసిద్ధంగా నీడనిచ్చే చెట్ల క్రింద ఉన్న కాఫీ తోటలకు కూడా నష్టం వాటిల్లింది. మరియు అవి సూర్యకిరణాల తాకిడికి గురయ్యాయి. ఉద్యానవన అధికారులు / సబ్ అసిస్టెంట్లు / హెచ్‌టిఏలు/ క్షేత్రసిబ్బంది/ టిఏలు/ కాఫీ తోటల అనుసంధాన కార్మికులతో ఒక్కొక్క మండలానికి తగురీతిగా 3 బృందాలను ఏర్పాటు చేస్తూ 25-10-2014 నుండి కాఫీ తోటలకు జరిగిన నష్టాల సర్వేను చేపట్టడమయింది.

**<u>దెబ్బతిన్న విస్తీర్ణం ః</u>**

| | | |
|---|---|---|
| 50 శాతం పైబడి | - 37,665.40ఎకరాలు | - 31,050 మంది లబ్ధిదారులు |
| 50శాతం కంటే తక్కువ | - 2,579.60 ఎకరాలు | - 2,577 మంది లబ్ధిదారులు |
| **మొత్తం** | **- 40,245.00 ఎకరాలు** | **- 33,627 మంది లబ్ధిదారులు** |

ఇ) గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు 17-10-2014 తేదీన పాడేరు ఏజెన్సీని సందర్శించినప్పుడు హుద్ హుద్ తుఫాను ద్వారా నష్టపోయిన గిరిజన కాఫీ తోటల పెంపకందారులకు సహాయక చర్యలను ప్రకటించారు. 10 సంవత్సరాలు & అంతకు పైబడిన కాఫీ తోటలకు ఎకరా ఒక్కింటికి రూ. 10,000/-లు, 5 నుండి 10 సంవత్సరాల కాఫీ తోటలకు ఎకరా ఒక్కింటికి రూ.6,000/-లు, 1 నుండి 5 సంవత్సరాల కాఫీ తోటలకు ఎకరా ఒక్కింటికి రూ.4,000/-ల చొప్పున నష్టపోయిన లబ్ధిదారులకు ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం రూ.29.035 కోట్ల మొత్తాన్ని ఉత్పాదక సబ్సిడీగా విడుదల చేసింది.

పైన పేర్కొన్న దానికి అదనంగా, 16-02-2015 తేదీగల గిరిజన సంక్షేమ (టిఎస్‌పి) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం. 56 ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన విధంగా అంచనా వేసిన రూ.5.00 కోట్ల మొత్తం వ్యయంతో అంతరాన్ని పూరించడానికి (50 శాతానికి పైబడిన మరియు 50 శాతం కంటే తక్కువగా నష్టపోయిన రెండింటికి) గిరిజన కాఫీ తోటల పెంపకందారులకు ఈ క్రింది మొక్కలను సరఫరా చేయాలని ప్రతిపాదించడమయింది :

- ఎకరాకు 200 చొప్పున కాఫీ మొక్కలు.
- ఎకరాకు 200 చొప్పున సిల్వర్ ఓక్ మొక్కలు.
- ఎకరాకు 100 చొప్పున మిరియాల మొక్కలు.
- ఎకరాకు 100 చొప్పున మిక్స్‌డ్ షేడ్ ప్లాంట్స్.
- సత్వరమే నీడనివ్వడం కోసం దాదప్ స్టిక్స్ మరియు టాస్మానియా విత్తనాలు.

ఈ) వేతనార్థులుగా కాఫీ తోటల రైతులకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం ప్రత్యామ్నాయ ఉపాధిని ప్రతిపాదించడమవుతున్నది. అంతేగాక, హుద్‌హుద్ తుఫాను కారణంగా నష్టం వాటిల్లిన కాఫీ తోటల పునరజ్జీవనాన్ని కూడా ప్రతిపాదించడమయింది. ఈ పనిని 2015-16 నుండి చేపట్టడమవుతుంది.

ఉ. 10.30

శ్రీ ఆర్.కిశోర్‌బాబు : నష్టపోయినటువంటి కాఫీతోటలను పునరుద్ధరించడమే కాకుండా భవిష్యత్తులో అక్కడున్నటువంటి విస్తీర్ణంలో కాఫీతోటలను పెద్ద ఎత్తున పెంచడానికి కూడా ఒక దీర్ఘకాలిక ప్రణాళికను కూడా వేయడం జరిగింది. ఆ దీర్ఘకాలిక ప్రణాళికను అమలుచేయడం ద్వారా పెద్ద ఎత్తున ఒక లక్ష ఎకరాల్లో కాఫీతోటల్ని పెంచడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది.

డా. ఎం.గేయానంద్ : సార్, అవునండీ, కాదండీ, సమస్య ఉత్పన్నం కాదు అని కాకుండా మంత్రిగారు విపులంగా సమాధానమిచ్చారు. అందుకు వారికి ధన్యవాదాలు. అసలు మేము అడిగిన ప్రశ్న ఎసెన్స్ ఏమిటంటే కాఫీతోటల్లో పనిచేసే వాళ్ళకు, రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి ఏమిస్తారనేది ముఖ్యమైనది. దానికిమాత్రం వాళ్ళు క్లుప్తంగా రెండుమాటల్లో ముగించేశారు. నిజానికి ఓక్‌చెట్లు మళ్ళీ రావాలంటే 10, 15 సంవత్సరాలు అవుతుంది. అన్నీ పోయినాయి. మళ్ళీ కాఫీ, మిరియాలు వేయడమంటే అయ్యేపనికాదు. కాబట్టి దానికి ప్రత్యామ్నాయంగా వాళ్ళకు ఉపాధి కల్పించడానికి మీరేం చేయదలచుకున్నారో స్పష్టంగా చెప్పండి. ఉదాహరణకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌లో ఇప్పటికే మూడు, నాలుగు నెలలైంది. ఏం చేశారు. అలాగే కాఫీతోటల్లో పునరుజ్జీవనం అన్నారు. దానికి మీరు ఏం చేయబోతున్నారో వివరంగా చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ ఉత్పాదక సబ్సిడీగా రూ.29,035కోట్లు విడుదల చేశామని చెప్తున్నారు. మీరు విడుదల చేసిన ఆ మొత్తం ఎంతమంది రైతులకు చేరిందో చెప్పండి.

శ్రీ ఆర్.కిశోర్‌బాబు : అధ్యక్షా, మొట్టమొదటి సహాయక చర్య ఈ పడిపోయినటువంటి కాఫీ వృక్షాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీకూడా తీసివెయ్యడానికి పెద్ద ఎత్తున సహాయకచర్యలు చేపట్టడం జరిగింది. ఒక్కొక్క సిల్వర్ ఓక్ వృక్షానికి రూ.100 చొప్పున ఇవ్వడం జరిగింది. ఆ విధంగా

ఎంజీఎన్ఆర్ఇజీఎస్ పథకం క్రింద మొదటిదశలో 10,000మంది లబ్ధిదారులను గుర్తించి వారికి ఆ సిల్వర్ ఓక్ చెట్లను తీయడానికి రూ.100 చొప్పున ఇవ్వడం జరిగింది. ఆ తరువాత మొత్తం లబ్ధిదారుల సంఖ్య 31,050మంది. వీరికి ఎంజీఎన్ఆర్ఇజీఎస్ పథకం క్రింద 365 రోజులూ కూడా వేజ్ కంపోనెంట్ ఇవ్వడానికీ, అంటే అల్టర్నేట్ సోర్స్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ క్రింద మొత్తం సంవత్సరం పొడుగునా ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇందులో భాగంగా ఇంతవరకూ రూ.29కోట్లను విడుదల చేయడం జరిగింది. వాటిల్లో రూ.25.8కోట్లను ఇప్పటికే పే చేయడం జరిగింది. ఇంకా రూ.3.19కోట్లను విడుదల చేయాల్సిన అవసరముంది.

15 సంవత్సరాలుగా పెంచుకున్నటువంటి ఆ సిల్వర్ ఓక్ చెట్లు ఏవైతే ఉన్నాయో అవి పడిపోవడమనేది బాధాకరమైన విషయమే. గౌరవ సభ్యులయొక్క ఆవేదనతో నేనుకూడా ఏకీభవిస్తున్నాను. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు, నేనూకూడా వెళ్ళి మొత్తం ఆ ప్రాంతమంతా పర్యటించి వాళ్ళకి కావలసినటువంటి సహాయ పునరావాస చర్యలన్నీ చేస్తూ భవిష్యత్తులో కూడా కాఫీ ప్లాంటేషన్‌ను పెద్ద ఎత్తున పునరుద్ధరించడానికి, వాళ్ళకి ప్రత్యామ్నాయ ఉపాధితోపాటు ఇప్పుడున్నటువంటి ఉపాధిని కూడా పునరుద్ధరించడానికి కాఫీబోర్డు ఛైర్మన్‌తో ఇప్పటివరకూ రెండు సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఒక లక్ష ఎకరాల్లో పెద్ద ఎత్తున కాఫీ ప్లాంటేషన్ వేయడానికి ఒక ప్రణాళికకూడా వేశాము. దానికి అవసరమైనటువంటి నిధులు కూడా సమకూరుస్తున్నాము. ఈ 2015-16 నుంచి 2024-25 వరకు అంటే పది సంవత్సరాల్లో ఈ సిల్వర్ ఓక్ చెట్లను పెంచడానికి పెద్ద ఎత్తున ప్రణాళిక వేస్తున్నాం. దీనికి రూ.526కోట్లు ఈ ప్రాజెక్టు వ్యయంగా గుర్తించాము. కాఫీ బోర్డువారు రూ.160కోట్లు సబ్సిడీ ఇవ్వడానికి అంగీకరించారు. మన గిరిజన ఉప ప్రణాళిక నుంచి రూ.364కోట్ల సబ్సిడీ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇక లబ్దిదారుల తరఫునుంచి రూ.1.79కోట్ల పల్పర్స్ ఇవ్వడానికి ఏర్పాటుచేశారు. ఇక్కడ పెద్ద ఎత్తున ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశమేమంటే ఇవాళ పాడేరు ప్రాంతంలోకానీ, అరకు ప్రాంతంలోకానీ ఖాళీగా ఉన్నటువంటి భూమి మొత్తాన్ని కూడా గుర్తించడానికి అటవీశాఖ మంత్రివర్యులతోకూడా రెండు సమావేశాలను సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. పెద్దలు గౌరవ అటవీశాఖమంత్రులు ఇక్కడే ఉన్నారు. అటవీభూముల్లో ఖాళీగా ఉన్న ప్రాంతంలో కూడా కాఫీ ప్లాంటేషన్ పెంచాలని నిర్ణయం తీసుకున్నాం. రైతులు నష్టపోయిన కాఫీ ప్లాంటేషన్ కూడా పునరుద్ధరించాలి. ఇంకా రైతుల దగ్గర ఖాళీగా ఎన్నివేల ఎకరాలున్నా కూడా వాటిన్నింటినీ కలిపి మొత్తం లక్ష ఎకరాలను గురించి కాఫీ ప్లాంటేషన్‌ను పెద్ద ఎత్తున తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. కాఫీ ప్లాంటేషన్‌కు వాటిల్లిన నష్టంద్వారా నష్టపోయిన 33,000మంది రైతులను అన్ని రకాలుగా ఆదుకుని ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడానికి సకల చర్యలు తీసుకుంటున్నాం.

డా. ఎం.గేయానంద్ : సార్, ఆ రూ.3కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారు.

శ్రీ ఆర్.కిశోర్‌బాబు: అది ప్రాసెస్‌లో ఉంది. గిరిజన ఉప ప్రణాళిక నిధులు కూడా వచ్చాయి. వెంటనే విడుదల చేస్తాం.

MR. CHAIRMAN: Question No. 8052 (47) has already been answered by the Deputy Chief Minister. Question No.8047 (48) is postponed at the request of the Member. Now, I will take up No. 7873(49).

## హేండ్లూం మెగా క్లస్టర్లు

ప్రశ్న నెం. 7873 (49)

శ్రీ మహమ్మద్ జాని, శ్రీమతి టి.రత్నాబాయి, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) భారీ, చేనేత క్లస్టర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) గుంటూరు, కృష్ణా జిల్లాలలో భారీ చేనేత క్లస్టర్లను ఏర్పాటు చేయడానికి అనువైన ప్రాంతాలను గుర్తించడానికి సర్వేలు నిర్వహించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ & చేనేత శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ) అవునండీ.

ఆ) లేదండీ, సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం క్రింద (సిహెచ్‌సిడిఎస్) ప్రకాశం, గుంటూరు జిల్లాలకు వర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక భారీ చేనేత క్లస్టర్‌ను మంజూరు చేసింది.

ఇ) గుంటూరు జిల్లాలో చేనేతకారుల ప్రాథమిక సర్వేను నిర్వహించడమయింది. డేటా నమోదు పురోగతిలో ఉన్నది.

ఉ.10.40

శ్రీ మహ్మద్ జాని ః అధ్యక్షా, డేటా నమోదు అయిందన్నారు. ఎప్పటిలోగా ఈ ప్రాథమిక సర్వేను ప్రారంభిస్తారు? తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర ః అధ్యక్షా, 2012-13 సంవత్సరానికి క్లస్టర్స్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. దీనిలో మొత్తం 25 వేల మంది రూమ్స్‌ని గుర్తించడం జరిగింది. దీని బేస్‌లైన్ సర్వే జరిగింది. అలాగే డ్రాఫ్ట్ ప్రాజెక్ట్ రిపోర్టు కూడా కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులుకూడా విడుదలయ్యి, పనులు ప్రారంభించడం జరిగింది.

శ్రీమతి టి. రత్నాబాయి ః అధ్యక్షా, డ్వాక్రా మహిళల కోసం కొత్త కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఈ మహిళలకు వర్తింప చేసే ఉద్దేశమేమయినా ఉందా? దయచేసి చెప్పవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర ః అధ్యక్షా, కొన్ని రోజుల ముందే ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని వీవర్స్‌తో మాట్లాడుకోవడం జరిగింది. ప్రభుత్వం ఏ రకంగా వీవర్స్‌ని ఆదుకోవాలనే దానిపైన ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. త్వరలోనే పూర్తి వివరాలతోసహా ఏరకంగా వీవర్స్‌ని ఆదుకోవాలో అన్ని రకాలుగా వారికి న్యాయం చేయడం జరుగుతుంది.

డా.యం. గేయానంద్ : అధ్యక్షా, మా అనంతపురం జిల్లాలో ధర్మవరం ఉంది. అక్కడ చేనేత పని వారు ఉంటారు. అయితే అక్కడి సమస్యలను మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధతో పట్టించుకొని పరిష్కరించాలి. అక్కడి వారు ముడిసరుకుల కోసం సబ్సిడీ అడుగుతున్నారు. 50 శాతం సబ్సిడీ ముడిసరుకులకు ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతుందా? ఎంత మేరకు సబ్సిడీ ఇస్తారు.

రెండవది క్లస్టర్‌కి సంబంధించి మంగళగిరిలో క్రిమినల్ కేసు ఒకటి నమోదయింది. దానికి సంబంధించి ప్రభుత్వం ఏమి చేస్తోందో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గౌరవ సభ్యులు గేయానంద్ గారు కోరినట్లుగా అక్కడ వీవర్స్ ఎక్కువ మంది ఉన్నారు,వారందరిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. దాని కోసం ధర్మవరం మరియు మదనపల్లిలో కూడా మెగా క్లస్టర్‌లు ఏర్పాటు చేయడానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. తప్పకుండా కేంద్రం నుంచి వచ్చిన తరువాత ధర్మవరంలో వారందరికీ కూడా వచ్చేలాగా చేయడం జరుగుతుంది. అలాగే ఈ రోజు ప్రభుత్వం వీవర్స్‌ని ఆదుకోవడం కోసం 20 శాతం యార్న్ సబ్సిడీ ఇస్తున్నాము. దీనిలో 50 శాతం, అంటే మొత్తం సబ్సిడీలో 10 శాతము సొసైటీకి వెళితే, ఒక పది శాతం డైరెక్టుగా వీవర్స్ ఖాతాలోకి రావడం జరుగుతుంది. అలాగే పావలా వడ్డీ గాని, ట్రైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని, నేత బజార్లు లాంటివి ప్రారంభించుకోవడం జరుగుతుంది. తప్పకుండా ధర్మవరంలో ఉన్న చేనేత పరిశ్రమను అన్ని రకాలుగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అలాగే మంగళగిరి విషయాన్ని కూడా తప్పకుండా పరిశీలన చేసి, దాని మీద కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## చేనేత కుటుంబాలకు ఋణాలు

ప్రశ్న నెం.7982 (50)

సర్వశ్రీ మేకా శేషు బాబు, ఆది రెడ్డి అప్పారావు, సి. నారాయణ రెడ్డి ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేల పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రతి చేనేతకార కుటుంబానికి రూ.1,00,000/-ల ఋణాన్ని సమకూర్చడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఆ) మరమగ్గాలు, చేనేత మగ్గాల కార్మికులకు ఋణాలను పూర్తిగా మాఫీ చేయడానికి కూడా ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు చేనేత పరిశ్రమల శాఖ మంత్రిగారు (శ్రీ కొల్లు రవీంద్ర):

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) వ్యక్తిగత చేనేతకారుల ఋణాలను, బృంద ఋణాలను, 50 శాతం విద్యుత్తు టారిఫ్ రాయితీని వినియోగించుకుంటూ, 5 హెచ్‌పి కంటే తక్కువ కనెక్షన్‌తో ఉన్న మినీ మరమగ్గాలకు ఇచ్చిన రుణాలను కూడా మాఫీ చేయాలని శ్రీ పి. కోటయ్య అధ్యక్షతన గల నిపుణుల కమిటీ సిఫారసు చేసింది. కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి : (స్థానిక సంస్థల నియోజక వర్గం – వైఎస్ఆర్ కడప)అధ్యక్షా, రాష్ట్రంలో చేనేత కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా వుంది. మంత్రిగారు ఋణమాఫీ చేస్తామంటున్నారు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేయడం జరిగింది. కానీ ఋణ మాఫీ చేసిన సంఘాలకు గాని, కార్మికులకు గాని మళ్లీ బ్యాంకులు ఋణాలు ఇవ్వడం లేదు. వాళ్లను షూరిటీలు అడుగుతున్నారు. వాళ్లు ఇబ్బంది పడుతున్నారని ఋణమాఫీ చేశారు, మళ్లీ ఋణం ఇప్పించే పద్ధతి ప్రభుత్వం దగ్గర లేదు. కాబట్టి బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఋణ సదుపాయం కల్పించడం లేదా నేరుగా ప్రభుత్వమే ఋణం కల్పించడం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : గౌరవ సభ్యులు కోరిన విధంగా ఈ రోజు వీవర్స్‌కి క్రెడిట్ కార్డ్స్ ఇవ్వడం జరిగుతుంది. ఈ క్రెడిట్ కార్డ్స్ ద్వారా 7% వడ్డీపై ఋణ సదుపాయము మరియు ఆ ఋణంలో 80%నికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది. అలాగే పదివేలు మార్జిన్ మనీగా ఇవ్వడం జరుగుతుంది. బ్యాంకర్స్‌తో అన్ని రకాలుగా మాట్లాడి, వీవర్స్‌కి ఏమైనా ఇబ్బందులు వచ్చినా కూడా వాళ్లందరితో మాట్లాడి అక్కడ బ్యాంకు వారితో మీటింగు పెట్టి కలెక్టర్‌ని ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి : అధ్యక్షా, కడప జిల్లాలో చేనేత అధికారులు బ్యాంకు వారితో మాట్లాడి లోన్ ఇప్పించడం లేదు. మంత్రిగారు చెప్పినట్లు, కనీసం రూ.50,000/–లు ఇస్తే గాని, పదివేలు మార్జిన్ మనీ రాదు. రూ.25,000/– లు కూడా ఋణం ఇవ్వడం లేదు. గతంలో మాఫీ అయ్యింది కాబట్టి ఖచ్చితంగా ఆ మొత్తం కుడా ఋణం ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : తప్పకుండా అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు కడపలో ఏదైనా ఇబ్బంది ఉంటే దానిని పరిష్కారం చేసి, అక్కడ ఉన్నటువంటి ఏ.డీ.కి కూడా తప్పకుండా ఆదేశాలు ఇచ్చి, కలెక్టరు గారిని కూడా దానిలో బాధ్యత తీసుకునేలా చేయడం జరుగుతుంది.

శ్రీ బి.చెంగల్ రాయుడు : అధ్యక్షా, ఈ నేత కార్మికులు మాస్టర్‌వీవర్స్ చేతిలో నలిగిపోతున్నారు. అందువల్ల మంత్రిగారు మిగతా మంత్రులలాగా అన్ని జిల్లాలు తిరగాలని కోరుతున్నాను. మాకు కోడూరు నియోజక వర్గంలో పుల్లంపేటలో పదివేల మగ్గాలు ఉన్నాయి. జమ్మలమడుగులో, ప్రొద్దుటూరులో మగ్గాలున్నాయి. జిల్లా లెవల్‌లో ఒక రివ్యూ మీటింగు పెట్టి, మొత్తం మీద Sizeable number of weaving community depending on traditional looms. వారి ఇబ్బందులను పరిష్కరించాలని కోరుచున్నాను.

త్వరలోనే ఈ అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన వెంటనే ఒకసారి జిల్లాను సందర్శించి, వీలుంటే జిల్లా లెవల్లోను, లేకపోతే కానిస్టిట్యుయెన్సీ లెవెల్లో పెడితే ఇంకా మంచిదని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ అంగర రామమోహన్ రావు : అధ్యక్షా, బిసి కార్పోరేషన్ ద్వారా ఇచ్చే లోన్స్ విషయానికి వస్తే బ్యాంకులు రెండు లక్షలు ఉంటే, లక్షా యాభైవేలు ఇస్తున్నారు. యూనిట్ రేటు తగ్గిపోవడం వల్ల దారిద్ర్యరేఖ నుండి పైకి రావడానికి అవకాశం లేదు. ఖచ్చితంగా మనం యూనిట్‌కి ఎంత పెట్టామో దాని వరకే లెటరు ఇచ్చే విధంగా, బ్యాంకులు సహకరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బి.చంగల్‌రాయుడు కోరినట్లుగా మొన్న కడప జిల్లాకు వెళ్లడం జరిగింది. అక్కడ వీవర్స్‌తోనే కాక, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీవర్స్ అందరిని పిలిచి,హైదరాబాదులోనే సమావేశం పెట్టుకుని వాళ్లిచ్చిన ప్రతిపాదనలు, సూచనలు తీసుకుని ప్రభుత్వం దగ్గర పరిశీలనలో ఉంది. ఈ రోజున వీవర్స్‌ని అన్ని రకాలుగా ఆదుకొని, వారికి ఉన్న ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. దాని కోసం ఈ రోజు స్టాక్స్ అన్ని నిలవుండి పోయాయి. ఇచ్చి గౌర వ ముఖ్యమంత్రిగారు కొనుగోలు మీద 20శాతం రాయితీ, అమ్మకం మీద కూడా 20 శాతం రిబేట్ ఇచ్చారు. రైతు ఋణాలతోబాటు, చేనేత కార్మికుల ఋణాలు మాఫీ చేయడానికి కోటయ్య కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా సుమారు రూ. 160 కోట్లు వస్తుంది. వాటిని మాఫీ చేయడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అలాగే వృద్ధాప్య పింఛను కూడా 65 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకి తగ్గించి దాదాపు రాష్ట్రంలో 86 వేల మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. 200 రూపాయలు ఉన్న పింఛను ని 1000 రూపాయలు చేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. అన్ని రకాలుగా కూడా చేనేత కార్మికులను ఆదుకుంటామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడు : అధ్యక్షా, ఈ పింఛన్లు 65 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకి తగ్గించడం అనాదిగా వస్తుంది. కొత్తగా చేసింది ఏమి లేదు. ఏదో అన్నారు దానిని రెక్టిఫై చేయండి.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, 200 రూపాయలు ఉన్న పింఛను ని 1,000 రూపాయలు చేశాము.

శ్రీ బి.చెంగల్ రాయుడు : అధ్యక్షా, 200 రూపాయలు ఉన్న పింఛను ని 1000 రూపాయలు చే సింది వాస్తవం. కానీ, వయోపరిమితిని 65 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకి తగ్గించడం సత్య దూరం.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గౌరవసభ్యులు అంగర రామమోహన్ రావు గారు అన్నట్లు బ్యాంకువారితో మాట్లాడతాము.

MR. CHAIRMAN: Question Hour is over.

Now, Item No.II – All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

(3) **PAPERS LAID ON THE TABLE OF THE HOUSE:**

A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2013-14, as required under Section 619 of the Companies Act, 1956.

Now, Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 10.49 a.m.)

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.15 P.M.**

**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

(4) **2015-16 సంవత్సరానికి సంబంధించిన వార్షిక వ్యవసాయ-వ్యయ పట్టిక సమర్పణ ః**

MR. CHAIRMAN: Now, presentation of the Annual Agriculture Statement (Budget) for 2015-16 by Sri Prathipati Pullarao, Minister for Agriculture, Animal Husbandry and Marketing.

(అనంతరం, గౌరవ అధ్యక్షుల వారి అనుమతితో కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖా మాత్యులు శ్రీ కింజరపు అచ్చన్నాయుడు గారు, వ్యవసాయం, అగ్రి ప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు వేర్‌హౌసింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి తరఫున ,2015-2016 సంవత్సరానికి సంబంధించిన వార్షిక వ్యవసాయ-వ్యయ పట్టికను సభకు సమర్పించారు.)

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం పుస్తక ప్రతిలోని మొదటి పేజి లోని రెండవ పేరానందు - "2015-16 సంవత్సరానికి వ్యవసాయ బడ్జెట్‌ను **"శాసనసభలో"** ప్రవేశపెట్టడా నికి బదులుగా **" శాసనమండలి"** అని అంటే బావుండేదని అన్నారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః అలాగే మారుస్తాము.

Now, the House is adjourned to meet again on Monday, the 16th March, 2015 at 10.00a.m.

(Then the House, adjourned at 01.15 p.m.)

* * *